శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ తనిఖీ

శామీర్‌పేట, అక్టోబర్ 25 : శామీర్ పేట పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ కోటిరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌ను భవనాన్ని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. నమోదైన కేసులు, పరిష్కారం, దర్యాప్తు విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం చేసిన తీరుపై డీసీపీ సీఐ శ్రీనాథ్, ఎస్సైలు, సిబ్బందిని ప్రశంసించారు. డీసీపీ వెంట పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు ఉన్నారు.

రాధికా చౌరస్తా అభివృద్ధికి చర్యలు

కాప్రా సర్కిల్ రాధికా చౌరస్తా వద్ద రోడ్ల మలుపులను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు

కాప్రా, అక్టోబర్ 25 : జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ పరిధిలోని రాధికా చౌరస్తా అభివృద్ధికి జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఫ్రీలెఫ్ట్ విధానంలో వాహనాలు స్వేచ్ఛగా వెళ్లేందుకు చౌరస్తాలోని పలు రోడ్లను పరిశీలించారు. ఈసీఐఎల్ నుంచి ఏఎస్‌రావునగర్, సైనిక్‌పురి, మౌలాలి నుంచి సైనిక్‌పురి, సాకేత్ నుంచి ఈసీఐఎల్, ఏఎస్‌రావునగర్ నుంచి సాకేత్ రోడ్లలో ఫ్రీ లెఫ్ట్ విధానంలో వాహనాలు వెళ్లేందుకు రోడ్ల విస్తరణపై అధికారులు సర్వే చేపట్టారు. కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం ఈఈ నాగేందర్, డీఈఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్, ఎల్లక్ట్రికల్ డీఈఈ రవీంద్ర, కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ ఎస్ఎల్ఎన్ రాజు, ఎస్ఐ, ఇతర అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు
- నాచారం ఎస్టీపీ పరిశీలన

ఉప్పల్, అక్టోబర్ 25 : నాచారంలోని ఎస్టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం నాచారం ఎస్టీపీని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఎస్టీపీని సందర్శించి పలు విషయాలు తెలుసుకున్నారు. కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ వీసీ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఓయూ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్ : ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎం. కుమార్‌ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పలువురు బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వ కంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సాయిజెన్‌శేఖర్, గంధం లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ కౌలాస్‌పతిగౌడ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాచారం ఎస్టీపీలో పర్యటిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఎంబీఏ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

రాంపల్లి కేజీఆర్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థుల ప్రేరణ సదస్సులో మాట్లాడుతున్న ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ జహంగీర్

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 25 : ఎంబీఏ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ జహంగీర్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలోని కేజీఆర్ కళాశాలలో శుక్రవారం ఎంబీఏ విద్యార్థులకు ప్రేరణ(అవగాహన) సదస్సులో ప్రొఫెసర్ జహంగీర్ పాల్గొని మాట్లాడారు. ఎంబీఏ విద్యార్థులు ఆర్థిక పారిశ్రామిక మార్పులను జాగ్రత్తగా గమనిస్తూ తగిన ప్యూహాలతో పరిజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కె.గోవింద్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలను లాభాపేక్షతోకాకుండా నాణ్యమైన విద్యను అందించే అభిరుచితో ప్రారంభించామన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే విద్యార్థులకు ఉద్యోగంతో పాటు వార్షిక ఉపకార వేతనం అందిస్తామన్నారు. సదస్సులో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ రమణరావు, సెక్రటరీ నితిన్, ప్రిన్సిపాళ్లు విజయలక్ష్మి, విజయకుమారి, సునీత, రంగేశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ట్యాంకర్‌కు మంటలు

- మంటలార్పిన వాహనదారులు.. తప్పిన ముప్పు

కీసర, అక్టోబర్ 25 : ఆయిల్ ట్యాంకర్‌కు మంటలు చెలరేగడంతో పెనుప్రమాదం తప్పిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. గచ్చిబౌలీ నుంచి చర్లపల్లికి ఆయిల్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ ఆయిల్ ఖాళీ చేసి తిరిగి బయల్దేరింది. కీసర మండలం చీర్యాల్ చౌరస్తా వద్ద డీజిల్ పైప్‌లైన్ పగిలి ముందు చక్రం వద్ద మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గమనించిన డ్రైవర్, క్లీనర్‌లు అప్రమత్తమై ట్యాంకర్‌ను రోడ్డు పక్కన ఆపారు. వాహనదారులు కొందరు ధైర్యం చేసి మంటలను ఆర్పారు. లేదంటే మంటలు వ్యాపించి అయిల్ ట్యాంకర్ పేలేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో ముప్పు తప్పింది.

చీర్యాల్ చౌరస్తాలో డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు చెలరేగిని అయిల్ ట్యాంకర్

డబ్బు వసూలు చేస్తున్న నకిలీ పోలీస్ అరెస్టు

మల్కాజిగిరి, అక్టోబర్ 25: ఆటోలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీస్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అంబిక కథనం ప్రకారం.. వెంకటాపురానికి చెందిన నరేశ్ పోలీస్ అవతారమెత్తి శుక్రవారం కానాజీగూడ నుంచి వెళ్తున్న ఆటో డ్రైవర్‌ను అపి లైసెన్స్‌పత్రాలను చూపించమని బెదిరించాడు. వెంటనే ఆటో డ్రైవర్ పత్రాలను చూపించాడు. యూనిఫామ్ వేసుకోలేదని బెదిరించి అతడిని వద్ద రూ.22 వేలు తీసుకుని బైక్‌పై పరారయ్యాడు. అనుమానం వచ్చిన ఆటోడ్రైవర్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా నరేశ్‌ను అరెస్టు చేశారు. అతడి వద్ద రూ. 2వేలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

అల్వాల్ పోలీసులు అరెస్టు చేసిన నకిలీ పోలీస్ నరేశ్

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

మేడ్చల్, అక్టోబరు 25 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలు రూ. 8,300 కోట్లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రాథోడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ రాథోడ్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఆరేళ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు డబ్బులు చెల్లించిన వారికే ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నాయన్నారు. పేదలకు ఇది సమస్యగా మారి ఉన్నత చదువులు, ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే బకాయి నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు సునీల్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, నాయకులు ప్రసాద్, రవికుమార్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు,విద్యార్థులు

మేడ్చల్‌లో ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలు

ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

మేడ్చల్, అక్టోబరు 25 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే పోటీలను శుక్రవారం మేడ్చల్ పట్టణంలో నిర్వహించారు. పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో యూనివర్సల్ 369 కరాటే అకాడమీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, పీడీ ప్రసన్నకుమారి, సీనియర్ కరాటే మాస్టర్ విజయకుమార్, రాజు యాదవ్ ప్రారంభించారు. పోటీల్లో జిల్లాకు చెందిన 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలను పంపనున్నట్టు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పిబిబి ప్రశాంతి నగర్, ఉప్పల్ (06557), హైదరాబాద్.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిబిబి ప్రశాంతి నగర్, ఉప్పల్ (06557), హైదరాబాద్ కలిగియున్న శ్రీ గడ్డమీది కుమార స్వామి, తండ్రి: శ్రీ గడ్డమీది బాల్‌నర్సయ్య, ఇంటి నెం. 2-19-58/B, రోడ్ నెం. 17, కళ్యాణ్‌పురి కాలనీ, ఉప్పల్, హైదరాబాద్, జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 7262/2001, ఎస్ఆర్‌ఓ ఉప్పల్ వారికి సంబంధించిన దిగువ పత్రాలు పోయినవి/తప్పి పోయినవి/కనుగొనబడలేదు. పై పేర్కొన్న సదరు పత్రాలపై ఏవేని క్లెయిమ్/అభ్యంతరం/ఆసక్తి కలిగియున్న ఎవరైనా వ్యక్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు క్రింది సంతకందారు వారిని సంప్రదించవచ్చు/వ్రాయవచ్చును మరియు ఏవేని క్లెయిమ్/అభ్యంతరం స్వీకరించనియెడల, సంబంధిత సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి డూప్లికేట్/సర్టిఫైడ్ కాపీలను పొందుటకు ప్రక్రియను మేము ప్రారంభిస్తామని గమనించగలరు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 26-10-2024. సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

దశల వారీగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్

మల్లాపూర్, అక్టోబర్ 25 : డివిజన్ పరిధిలోని దశల వారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ పన్నాల దేవందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ ఇంజినీరింగ్, జలమండలి అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డి నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అదేవిధంగా నూతన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్న తాధికారులకు అందజేయాలని జలమండలి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, నాయకులు తండా వాసుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బోడుప్పల్, అక్టోబర్ 25 : బోడుప్పల్ నగరపాలక సంస్థను మేడ్చల్ నియోజకవర్గంలోనే ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరపరిధిలోని 5, 17 డివిజన్లలో రూ. 66.50 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, పోగుల నర్సింహాడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రణాళికాబద్ధంగా అన్ని డివిజన్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు కిశోర్‌గౌడ్, విశ్వం గుప్తా, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్

ప్రగతి పనులతో జవహర్‌నగర్‌కు నూతన శోభ

జవహర్‌నగర్, అక్టోబర్ 25: ప్రగతి పనులతో జవహర్‌నగర్ నూతన శోభ సంతరించుకుందని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీనగర్‌లో 15వ ఫైనాన్స్ నిధులు రూ. 10లక్షలతో శుక్రవారం శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, నాయకులు వినోద్, కుమారస్వామి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీనగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన జవహర్‌నగర్ మేయర్ శాంతి, కార్పొరేటర్ లలితాయాదవ్

నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఊరేగింపు

ఉప్పల్, అక్టోబర్ 25 : నాచారం ఇందిరానగర్ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాఘవేంద్రనగర్, ఇందిరానగర్ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఊరేగింపులో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రాలతో మహిళలు మేళతాళాలు, ఆటపాటలు, కోలాటం ఆడారు. భక్తులు పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, మహిళలు

పోలీస్ ఫ్లాగ్ డేపై వ్యాసరచన పోటీలు

ఘట్‌కేసర్,అక్టోబర్ 25 : పోలీసు ఫ్లాగ్ డేను పురస్కరించుకుని ఘట్‌కేసర్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని శ్రీవైతన్య డిగ్రీ కళాశాలలో సీఐ పరుశురాం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నాపాత్ర' అనే అంశాల పై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు.

పటాకుల దుకాణాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

స్థానిక పోలీసుల అనుమతితోనే దీపావళి పటాకుల దుకాణాలు ఏర్పాటు చేయాలని ఘట్‌కేసర్ సీఐ పరశురామ్ అన్నారు. శుక్రవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన దుకాణదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్ఐలు ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, శేఖర్, నరసింహ, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పోలీస్టేషన్‌లో దుకాణదారుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ పరశురామ్

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

- మరొకరికి గాయాలు

శామీర్‌పేట, అక్టోబరు 25 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన షేక్ సాక్లెన్(22) గురువారం తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై మోహిదీపట్నం వైపు బయల్దేరాడు. శామీర్‌పేట మీదుగా వస్తుండగా ఔటర్ రింగు రోడ్డు సమీపంలో ఆర్టీసీ బస్సును అధిగమించే క్రమంలో బస్సు కింద పడిపోయాడు. ఈ ఘటనలో సాక్లేన్ అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. సాక్లేన్ మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

జూదగాళ్ల అరెస్టు

ఘట్‌కేసర్,అక్టోబర్ 25 : పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం పదిమంది జూదగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం పోలీస్టేషన్ పరిధి కొర్రెముల్ రోడ్డు ప్రతాపసింగారం క్రాస్‌రోడ్డు సమీపంలోని ఓ ఫామ్‌హౌస్‌లో పేకాడుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి రూ. 67,630 నగదు, 5 మొబైల్ ఫోన్లు, 5 సెట్ల ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పేకాడుతున్న పది మందిని అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ఈస్ట్‌బాలాజీ హిల్స్ నూతన కార్యవర్గం

బోడుప్పల్, అక్టోబర్ 25: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో ఈస్ట్ బాలాజీహిల్స్ కాలనీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రంగౌడ్,ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుబ్బారావు, ప్రధానకార్యదర్శిగా రఘునాయక్, కోశాధికారిగా అంజయ్యగౌడ్ తదితరులు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ నాయకులది చిల్లర రాజకీయం : విష్ణువర్ధన్‌రెడ్డి

తన పదవీకాలం రెండేండ్లు ముగియకముందే నూతన కార్యవర్గం ఏర్పాటు అంటూ కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని.. కాలనీ అధ్యక్షుడిగా తానే కొనసాగనున్నట్లు శుక్రవారం విష్ణువర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 25 : మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో శుక్రవారం ఆదర్శ రైతు సేవా సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ అధికారి వెంకట్‌రెడ్డి, సివిల్ సప్లై డీఎం సుగుణబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర రూ. 2,320, సాధారణ సన్న రకానికి రూ. 2,300తోపాటు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి అర్చన, ఏఈవో తేజశ్వని, సంఘం వైస్ చైర్మన్ శ్యామ్‌లాల్, డైరెక్టర్లు, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పూడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

ప్రతాపసింగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు

ప్రతాపసింగారంలో..

ఘట్‌కేసర్ : మున్సిపాలిటీ ప్రతాపసింగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ సుగుణబాయి, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఘట్‌కేసర్ రైతు సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి,డైరెక్టర్ లక్ష్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, నాయకులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చేప పిల్లలను చెరువుల్లో వదిలిన ముదిరాజ్‌లు

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 25: మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ ఎర్ర చెరువు, మొగుళ్ల చెరువు, మోతుల కుంట, నెల్లి కుంట చెరువుల్లో శుక్రవారం ముదిరాజ్ సంఘం నాయకులు 70 వేల ఉచిత చేపపిల్లలను వదిలారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు పరమేశ్, శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, నాయకులు పాండు, శ్రీనివాస్, గోపాల్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట పీహెచ్‌సీ తుర్కపల్లికి తరలింపు

శామీర్‌పేట, అక్టోబరు 25 : శామీర్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తుర్కపల్లి గ్రామానికి తరలించనున్నారు. కాగా ఈ పీహెచ్‌సీ సామాజిక ఆరోగ్య కేంద్రంగా మారింది.ఈమేరకు ప్రజారోగ్య,కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్ ఉత్తర్వులు జారీచేశారు.

శుభాకాంక్షలు

మల్లికార్జున్‌నగర్, బీరప్పగడ్డ సంక్షేమ సంఘాల నూతన కార్యవర్గ ప్రతినిధులు శుక్రవారం చిలుకానగర్ కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్ వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌ముదిరాజ్, కొండల్ రెడ్డి, పాల్గొన్నారు. – ఉప్పల్

'సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం'

మల్కాజిగిరి, అక్టోబర్ 25: ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని నార్త్ బొల్లారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం అల్వాల్ ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజావాణిలో సమస్యలపై డీసీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కరించడంలేదన్నారు. స్థానిక కార్పొరేటర్ సైతం పట్టించుకోవడలేదన్నారు. కరుణశ్రీ,శ్రీనివాస్, రమ్య, ఉదయ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో మైనర్లపై మార్వాడీల దాడి

- సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

పీర్జాదిగూడ, అక్టోబర్ 25: చేసిన పనికి డబ్బులు అడిగిన మైనర్లపై మార్వాడీ జువెల్లరీ షాపు నిర్వాహకులు దాడికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి హనుమాన్‌నగర్‌కాలనీ ప్రధాన రోడ్డులో గణేశ్ జువెల్లరీ షాపు యజమాని దీపావళి పండుగ కోసం శుక్రవారం స్థానికంగా ఉంటున్న నేపాల్‌కు చెందిన మైనర్లు బీస్తాపీరం(16), ఫారోజ్ (14)తో షా